RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, మే 24, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 40 | పేజీలు: 8 | వెల : రూ.1



**జూన్ 20 నుంచి టీజీ20 లీగ్..**

హైదరాబాద్, వరంగల్ సహా 8 టీమ్‌లు

2లో

# జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ

**పదవీ కాలం పూర్తయిన పీఏసీఎస్‌లను నామినేట్ పద్ధతిన నియమించాలని నిర్ణయం**

**గచ్చిబౌలి స్టేడియాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధికి క్యాబినెట్ ఆమోద ముద్ర**

**చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలని కేబినేట్ నిర్ణయం**

**హాజీపూర్ రెవెన్యూ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం**

**ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన 85.10 ఎకరాలను మత్స్య శాఖకు కేటాయిస్తూ నిర్ణయం**

**ఆర్టీసీ సమ్మెపై స్పందించిన రేవంత్ రెడ్డి**

**రేపు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కార్మిక సంఘాలతో చర్చలు**

హైద్రాబాద్ మే 23: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. కేబినెట్ భేటీ అనంతరం నిర్ణయాలను మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడించారు. ముఖ్యంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె, కాళేశ్వరం ప్రాజెక్టు, పీఏసీఎస్లు తదితర అంశాలపై చర్చించినట్లు మంత్రులు వెల్లడించారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం - రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రారంభించనున్నట్లు టిలిపారు. కాళేశ్వరం అంశానికి సంబంధించి ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. మంత్రుల సబ్‌కమిటీ వేసుకుని



చర్చించుకుని ఎలా ముందుకెళ్లాలనేది నిర్ణయిస్తామని అన్నారు. కాళేశ్వరం వ్యవహారంపై సీబీఐ(కేంద్ర దర్యాప్తు సంస్థ) లేఖ రాసి 9 నెలలు గడిచినప్పటికీ ఎందుకు ముందుకెళ్లట్లేదో మీరే అర్థం చేసుకోవచ్చున్నారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే సీబీఐ డైరెక్టర్‌ను కలవబోతున్నట్లు వివరించారు.

### వారిద్దరూ నిర్దోశులని ఎక్కడా చెప్పలేదు

కాళేశ్వరం అవకతవకలపై వేసిన కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధమని కేసీఆర్, హరీశ్‌రావులు పిటిషన్ వేశారని, అయితే, కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధం కాదని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావుల ప్రధాన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చిందని వివరించారు. కమిషన్‌ను చట్టవిరుద్ధం కాదని నివేదిక కొనసాగుతుందని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పిందన్నారు. సాంకేతిక అంశాల కారణంగానే కేసీఆర్, హరీశ్‌రావులపై చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించిందన్నారు. వారిద్దరూ నిర్దోషులని, కాళేశ్వరం అవకతవకలకు బాధ్యులు కారని హైకోర్టు ఎక్కడా చెప్పలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. అభిషేక్ సింఘ్వీని కలిసి తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

"గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు రూ.వేల కోట్లు పెండింగ్లో పెట్టింది. ఇంకా రూ.6 వేల కోట్ల మొత్తం ప్రయోజనాలు వారికి ఇవ్వాల్సి ఉంది. ఈ బెనిఫిట్స్ ఇచ్చేందుకు మంత్రుల వేతనాల్లో సగం కేటాయిస్తున్నాం. బెనిఫిట్స్ పూర్తిగా ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియంను అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు.



# యాదగిరిగుట్టలో అతిపెద్ద వేద పాఠశాలకు భూమిపూజ

## రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

హైదరాబాద్: యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శనివారం అత్యంత వైభవంగా భూమిపూజ మహోత్సవం నిర్వహించారు. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా

మిగతా 2లో

# రోజ్‌గార్ మేళాను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

**దేశవ్యాప్తంగా 51,000 పైగా అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత...**

**సికింద్రాబాద్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు పంపిణీ...**



సికింద్రాబాద్, మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే (ఎస్.సి.ఆర్) పరిధిలోని సికింద్రాబాద్, గుంతకల్లు, గుంటూరుతో సహా దేశవ్యాప్తంగా 47 ప్రాంతాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో 19వ 'రోజ్‌గార్ మేళా' ను శనివారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా నియమితులైన ఉద్యోగులకు 51,000 నియామక పత్రాలు పంపిణీ చేయబడ్డాయి. సికింద్రాబాద్‌లో, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖుల సమక్షంలో భోయిగూడలోని 'రైల్ కళారంగ్'లో నూతనంగా ఎంపికైన 218 మంది ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ మరియు రైల్వేలు, ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, 51,000కు పైగా నియామక పత్రాలు అందజేయబడినందున, ఈ రోజు దేశ యువతకు చాలా ముఖ్యమైన సందర్భమని పేర్కొన్నారు. రైల్వే,

- మిగతా 2వ పేజీలో

2లో



# బండి ఫ్యూచర్ ఏంటీ...!

**బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తుపై చర్చ.. ప్రమోషన్ దిశగా అవకాశాలా లేక స్పీడ్ బ్రేకర్‌లా?**

2లో

# రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్పై హై అలర్ట్



**తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యవసర సమీక్ష**

# నిన్న రెరా ఛైర్మన్ సత్యనారాయణ.. నేటి విద్యా కమిషన్ ఛైర్మన్ మురళి

## ఎందుకు రాజీనామాలు చేశారు.. ఏం జరుగుతోంది





**హైదరాబాద్, మే 23, ( వాయిస్ టుడే) :**సాధారణంగా ప్రభుత్వంలో అధికారులు రాజీనామా చేయడం అరుదుగా జరుగుతూ ఉంటుంది. రాజీనామా కోణాన్ని మీడియా లోతుగా అధ్యయనం చేస్తూ ఉంటుంది. అసలు విషయాన్ని బయటపడుతూ ఉంటుంది. ఒకవేళ వ్యక్తిగత ఆరోగ్యం బాగా లేకపోతే లేదా ప్రభుత్వంతో ఇబ్బందులు ఎదురైతే అధికారులు రాజీనామా చేస్తారు. ఒక స్థాయి అధికారులకు ప్రభుత్వంలో అండదండలు బాగా ఉంటాయి. ముఖ్యమంత్రి స్థాయిలో పరిచయాలు ఉంటాయి కాబట్టి జీతభత్యాలు కూడా అంతకుమించి అనే స్థాయిలో ఉంటాయి. మంచి హోదా కూడా ఉంటుంది కాబట్టి అధికార దర్పాన్ని కూడా బ్రహ్మాండంగా అనుభవించవచ్చు. ఇన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ రాజీనామా చేశారంటే కచ్చితంగా అనుమానించాల్సిందే. పైగా సర్వీస్ కూడా ఉన్నప్పుడు ఇటువంటి రాజీనామా

మిగతా 2లో




# ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు స్మార్ట్ మీటర్!

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు స్మార్ట్ మీటర్‌తో పాటు ప్రతి వ్యవసాయ బోరుకు సౌర విద్యుత్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) సిద్ధమవుతోంది. జూన్ 2 నుంచి పూర్తిస్థాయిలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు చకచకా పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రైతు డిస్కంకు అవసరమైన విద్యుత్ పంపిణీ లైసెన్స్ జారీ చేయాలని కోరుతూ.. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి

- మిగతా 2వ పేజీలో

వాయిస్ – VOICE OF PRAJALU
హైదరాబాద్
ఆదివారం 24 మే 2026

# బండి ఫ్యూచర్ ఏంటీ...!

## బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తుపై చర్చ.. ప్రమోషన్ దిశగా అవకాశాలా లేక స్పీడ్ బ్రేకర్‌లా?



కరీంనగర్, మే 23 (వాయిస్ టుడే):తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ నేతగా గుర్తింపు పొందిన బండి సంజయ్ కుమార్ రాజకీయ భవిష్యత్తు ప్రస్తుతం జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమైంది. అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీకి నమ్మకస్తుడిగా, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, ఇటీవలి పరిణామాలు ఆయన పదోన్నతికి ప్రభావం చూపుతాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

మోదీ 3.0 క్యాబినెట్‌లో ప్రస్తుతం సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో క్యాబినెట్ ర్యాంక్ దక్కే అవకాశాలపై చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు ఆయన వేసిన పునాది, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో ఉన్న మాస్ ఇమేజ్ ఆయనకు పెద్ద ప్లస్‌గా భావిస్తున్నారు.

### సామాజిక సమీకరణాలు, రాజకీయ బలం

తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేతగా బండి సంజయ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రాష్ట్రంలో జి . కిషన్ రెడ్డి , ఈటల రాజేందర్ వంటి నేతలతో సమతుల్యం చేయాలంటే కేంద్రంలో ఆయన పాత్ర కీలకమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

### వివాదాలు -- రాజకీయ సవాళ్లు

అయితే బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన పోక్సో కేసు అంశం ఆయన రాజకీయ ప్రగతికి అడ్డంకిగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ సాధారణంగా క్రమశిక్షణ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తుందనే విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనకు పదోన్నతి ఇస్తే విమర్శలు రావచ్చని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### తెలంగాణ బీజేపీలో మారుతున్న సమీకరణాలు

ఒకప్పుడు తెలంగాణ బీజేపీ అంటే బండి సంజయ్ అనే స్థాయిలో ఉన్న పరిస్థితి ఇప్పుడు మారుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈటల రాజేందర్ జాతీయ స్థాయిలో ప్రాధాన్యం పొందుతుండగా, రఘునందన్ రావు వంటి నేతలు కూడా పోటీలో ఉన్నారు.

### హైకమాండ్ నిర్ణయమే కీలకం

కేంద్ర నాయకత్వం పనితీరుతో పాటు పరిపాలనా అనుభవానికి కూడా ప్రాధాన్యం ఇస్తోందని సమాచారం. దూకుడైన నాయకత్వంతో పాటు అడ్మినిస్ట్రేటివ్ సామర్థ్యం ఉన్న నేతలకే మంత్రివర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తోంది.

### భవిష్యత్ దిశ

బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తు ప్రస్తుతం ఒక కీలక దశలో ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సామాజిక సమీకరణాలు ఆయనకు అనుకూలమవుతాయా లేక వివాదాలు ఆయన ఎదుగుదలకు బ్రేక్ వేస్తాయా అన్నది రాబోయే నెలల్లో తేలనుంది. అయితే తెలంగాణ బీజేపీ క్యాడర్ మాత్రం ఆయన వంటి మాస్ లీడర్ కేంద్రంలో కీలక పాత్రలో ఉండాలని ఆశిస్తోంది.

# రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్పై హై అలర్ట్

## తీవ్ర ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యవసర సమీక్ష

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా ఉష్ణోగ్రతలు మండిపోతున్న నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. డగాల్పులతో 7 జిల్లాల్లో 16 మంది మృతి చెందారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్గ్రేషియా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రకటించారు. వచ్చే మూడు రోజులు మరింత తీవ్రంగా హీట్ వేవ్ నమోదు కానుంది. మంత్రి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి. ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం. ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదని అన్నారు. ఎండ తీవ్రతపై ప్రజలకు గంట గంటకు హెచ్చరికలు ఇవ్వాలి. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు బయటకు రావొద్దు. వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ, నిర్మాణ కార్మికులకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలి. హీట్ వేవ్పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఎండదెబ్బ కేసులకు ఆసుపత్రులు సిద్ధంగా ఉంచాలని అన్నారు.

# జూన్ 20 నుంచి టీజీ20 లీగ్.. హైదరాబాద్, వరంగల్ సహా 8 టీమ్‌లు

హైదరాబాద్: టీ20 తరహాలో టీజీ20 క్రికెట్ లీగ్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) శ్రీకారం చుట్టింది. మొత్తం 8 జట్లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం టీమ్‌లు పోటీ పడనున్నాయి. జూన్ 20న తొలి మ్యాచ్, జులై 11న ఫైనల్ జరగనుంది. టీజీ20 టీమ్‌ల బిడ్‌లను హెచ్‌సీఏ తెరిచింది. జూన్ 7న క్రికెటర్ల వేలం నిర్వహించనుంది.

### టీమ్‌లు.. సొంతం చేసుకున్న యాజమాన్యాలు

హైదరాబాద్– రూ.7.5 కోట్లు– ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్
రంగారెడ్డి– రూ.7.2 కోట్లు– బూరుగు ఇన్‌ఫ్రా, ప్రణవ
వరంగల్– రూ.6.55 కోట్లు– బైన్ గ్లోబల్ రిసోర్సెస్
మెదక్– రూ.6.33 కోట్లు– బృందా ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్
నల్గొండ– రూ.5.06 కోట్లు– కిశోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్
కరీంనగర్– రూ.4.57 కోట్లు– ఈఐపీఎల్ గ్రూప్, తిబరుమాల్
మహబూబ్‌నగర్– రూ.4.5 కోట్లు– వీరభద్ర స్టీల్స్
ఖమ్మం– రూ.4.44 కోట్లు– అన్విత గ్రూప్

# యాదగిరిగుట్టలో అతిపెద్ద వేద పాఠశాలకు భూమిపూజ

(మొదటి పేజీ తరువాయి)

రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు.

తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయాన్ని రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించేందుకు ఈ పాఠశాల రూపొందించబడుతోంది. ఇందులో హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ప్రత్యేక శాలలు, గోశాల కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ పైకప్పు కానోపీ, రథశాల వైపు మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్లతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు స్మార్ట్ మీటర్!

(మొదటి పేజీ తరువాయి)

(ఈఆర్‌సీ)కి తాజాగా దరఖాస్తు చేశారు. రైతు డిస్కం ఏర్పాటుకు కారణాలు, రాబోయే ఐదేళ్లలో సాధించే లక్ష్యాలపై ఈఆర్‌సీకి నివేదికను డిస్కం పేరుతోనే అధికారులు నివేదించారు.

### ఇందులో ముఖ్యాంశాలు..

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కరెంటు పంపిణీ, సరఫరా, వాణిజ్య నష్టాలు.. ప్రాంతాలను బట్టి 8–10 శాతం వరకూ ఉన్నాయి. అంటే సరఫరా చేసిన ప్రతి వంద యూనిట్ల కరెంటులో 10 యూనిట్లకు ఆదాయం రావడం లేదు. కాగా, పంపిణీ, సరఫరా (టీడీ) నష్టాలుగా ప్రస్తుతమున్న ఉత్తర, దక్షిణ డిస్కంలు చూపుతున్నాయి. ఈ నష్టాలు ఎక్కువగా వ్యవసాయ బోర్ల సరఫరాతోనే వస్తున్నట్లు పేర్కొంది.

రైతు డిస్కం పరిధిలోకి వ్యవసాయ, తాగునీటి, సాగునీటి పథకాల కరెంటు కనెక్షన్లు వస్తాయి. వీటికి కరెంటు సరఫరా చేసే ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేస్తారు. దాని ఆధారంగా సేకరించే కరెంటు యూనిట్ల లెక్కలతో ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎంత సరఫరా అవుతోంది, దాని పరిధిలో వినియోగమెంత, వాటికి వసూలైన బిల్లులెన్ని, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీ ఎంత అనే ఇంధన ఆడిట్ నివేదికను క్రమం తప్పకుండా విడుదల చేస్తారు.

రైతు డిస్కం పరిధిలోకి వచ్చే కనెక్షన్లు ఉన్న ప్రతి భవనం పైకప్పు పైనా సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు.

వినియోగదారులకు అందించే సేవలన్నీ డిజిటల్ విధానంలో ఆన్‌లైన్‌లో సులభంగా లభించేలా చూస్తారు.

మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే కరెంటును ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి ఆర్థికభారం తగ్గిస్తారు.

రక్షణ శాఖ పరిధిలో ఉన్న ఏ ప్రాంతానికి గానీ, ఏ కరెంటు కనెక్షన్‌కు గానీ రైతు డిస్కం సరఫరా చేయదు. అవి ఇతర డిస్కంల పరిధిలో ఉన్నాయి.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో గల దక్షిణ డిస్కం ప్రధాన భవనంలోనే రైతు డిస్కం సీఎండీ కార్యాలయం తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అక్కడికి సమీపంలోనే నిర్మాణంలో ఉన్న టీజీ రెడ్కో నూతన భవనం పూర్తవగానే రైతు డిస్కంను అందులోకి మార్చనున్నారు.

వ్యవసాయానికి, తాగు, సాగునీటి పథకాలకు నాణ్యమైన నిరంతర కరెంటు సరఫరా చేయాలనేది రైతు డిస్కం ప్రధాన లక్ష్యమని సీఎండీ ముషారఫ్ తెలిపారు.

# నిన్న రెరా ఛైర్మన్ సత్యనారాయణ.. నేటి విద్యా కమిషన్ ఛైర్మన్ మురళి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారాలను సాధారణంగా చూడకూడదు.భారత రాష్ట్రపతి అధికారంలో ఉన్నప్పుడు ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. అప్పట్లో ఈ విషయం ఒక సంచలనం. ఆ తర్వాత ఆయన ఏపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు విద్యా కమిషన్ ఛైర్మన్గా పని చేశారు. అక్కడ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పాఠశాలలను అభివృద్ధి చేసి.. సరికొత్త సౌకర్యాలు కల్పించారు. డ్రాప్ అవుట్లు తగ్గేలా చూశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.. తద్వారా ఏపీ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలు పెరిగాయి. విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించారు. అది నచ్చి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మురళికి విద్యా కమిషన్ ఛైర్మన్గా పదవి కల్పించారు. ఇది క్యాబినెట్ ర్యాంకు హోదా పదవి.ఇటీవల తెలంగాణ విద్యా విధానంలో చేపట్టాల్సిన మార్పుల గురించి మురళి ప్రభుత్వానికి ఒక నివేదిక అందించారు. అందులో ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని.. వాటిని పెంచాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పదవ తరగతి, ఇంటర్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని.. అవసరమైతే పదో తరగతి విద్యను కాస్త ప్లస్ 2 గా మార్చి.. తమిళనాడు, కేరళ స్థాయిలో విద్యా విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మురళి సమర్పించిన నివేదిక తెలంగాణ రాజకీయాలలో కలకలం సృష్టించింది. ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి మురళి నివేదికను నెగిటివ్గా ప్రచారం చేయడం మొదలుపెట్టింది.. ఈ నివేదిక పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కాస్త ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది. మురళి నివేదిక వల్ల ప్రభుత్వ టీచర్లలో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావన కలిగిందని సమాచారం. అప్పటినుంచి మురళి, ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయని ప్రచారం జరిగింది.కొంతకాలంగా మురళి కూడా తన మీద వస్తున్న విమర్శల పట్ల నిరాశ లో ఉన్నారని తెలుస్తోంది. అందువల్లే ఆయన తన పదవికి శుక్రవారం రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. రాజీనామా లేఖను ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆయన పంపించారు..

మురళి కంటే ముందు రెరా ఛైర్మన్ సత్యనారాయణ కూడా తన పదవికి రాజీనామా చేశారు.. వాస్తవానికి రెరా అనేది అత్యంత డిమాండ్ ఉన్న విభాగం. ఒక రకంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి గుండెకాయ లాంటిది. ఈ పదవిలో సత్యనారాయణ ను రేవంత్ రెడ్డి ఏరికోరి నియమించారు. తనమీద ఎన్ని రకాల ఒత్తిళ్లు వచ్చినప్పటికీ రేవంత్ రెడ్డి ఏమాత్రం తగ్గకుండా సత్యనారాయణ ను నియమించారు. కొంతకాలం పాటు ఆయన కూడా సక్రమంగానే పనిచేశారు. అయితే ఇటీవల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మీద గులాబీ పార్టీ నెగటివ్ ప్రచారం చేయడం మొదలుపెట్టింది. సత్యనారాయణ మీద కూడా లేనిపోని ఆరోపణలు చేసింది. రాష్ట్ర విద్యా బడ్జెట్‌ను ప్రస్తుతమున్న స్థాయి నుంచి 18 శాతానికి పెంచాలని కమిషన్ సిఫార్సు చేసింది. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,000 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా మార్చి, వాటిలో ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ల్యాబ్‌లు, లైబ్రరీలు, స్పోర్ట్స్ సౌకర్యాలు , బస్సు కనెక్టివిటీ కల్పించాలని ప్రతిపాదించింది. విద్యార్థుల ఒత్తిడిని తగ్గించేందుకు 11వ తరగతి అంటే ఇంటర్ ప్రథమ సంవత్సరం బోర్డు పరీక్షలను రద్దు చేయాలని కీలక సూచన చేసింది.టీచర్ల విషయంలో కమిషన్ చాలా కఠినమైన సంస్కరణలను ప్రతిపాదించింది. ఇకపై ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ ప్రమోషన్లు ఉండకూడదని, ప్రతి ఐదేళ్లకోసారి వారి పనితీరును సమీక్షించాలని పేర్కొంది. ఒకవేళ పనితీరు బాగోలేకపోతే, మెరుగుపరుచుకోవడానికి రెండేళ్ల సమయం ఇచ్చి, అప్పటికీ మార్పు రాకపోతే వారిని సర్వీస్ నుంచి తొలగించాలని సిఫార్సు చేసింది. అయితే, ఈ నిబంధనలు కేవలం భవిష్యత్తులో నియమితులయ్యే కొత్త టీచర్లకే వర్తిస్తాయని స్పష్టం చేసింది.రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 80 శాతానికి పైగా బోధనా పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, 86 శాతం కాలేజీలకు ఎన్ఏఏసీ గ్రేడింగ్ లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రైవేట్ స్కూళ్ల ఫీజులను అదుపు చేసేందుకు ఒక స్టాట్యూటరీ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఐఐటీ–జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్లు మరియు హాస్టళ్ల పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నివేదికలో పేర్కొంది. రాజీనామా లేఖలో ఆకునూరి మురళి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను పూర్తి చేశాను, అందుకే తప్పుకుంటున్నాను అని ప్రకటించినప్పటికీ, ఈ విప్లవాత్మక సిఫార్సులను అమలు చేసే విషయంలో ప్రభుత్వ వైఖరిపై ఆయనకు ఏవైనా అసంతృప్తి ఉందా అనే చర్చ ప్రస్తుతం విద్యా వర్గాల్లో సాగుతోంది. పైగా ప్రభుత్వ పెద్దల నుంచి అతడికి సహకారం అందకపోవడంతో.. కొన్ని వ్యవహారాలలో ఆయనను కలగజేసుకోకూడదని చెప్పడంతో.. తట్టుకోలేక తన పదవికి రాజీనామా చేశారు. సత్యనారాయణ రాజీనామాను మర్చిపోకముందే.. ఆకునూరి మురళి రాజీనామా చేయడం.. సంచలనం కలిగిస్తోంది. మరి దీనిపై తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా వివరణ ఇస్తుంది.. అనేది చూడాల్సి ఉంది.




# వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలి

## సింగరేణి సీఎండీ

హైదరాబాద్: వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలని.. ఈ మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధప్రకాశ్ సూచించారు. కంపెనీ పంపులతో పాటు కొన్ని ప్రైవేటు పంపులను కూడా ఏర్పాటు చేసి.. నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలోనూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు ఆయన శనివారం జీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ప్రతి ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపుపైనా సమీక్షించారు. “హాల్ రోడ్లను పటిష్ఠపరచుకోవాలి. స్థానికంగా వాతావరణ విభాగం జారీ చేసే సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. భారీ యంత్రాలతో పూర్తి పని గంటలను సద్వినియోగం చేసుకోవాలి. మానవ వనరులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. కంపెనీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను కార్మికులకు వివరిస్తూ.. ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి పాటుపడేలా చైతన్యపరచాలి” అని చెప్పారు.

# రోజ్‌గార్ మేళాను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

(మొదటి పేజీ తరువాయి)




బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య మొదలైన వివిధ రంగాలలో తమ సేవను ప్రారంభించిన యువతను ఆయన అభినందించారు. వారు ఇప్పుడు దేశం యొక్క వికసిత భారత్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన భాగంగా మారారని నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నియమితులైన వారి కర్తవ్యం, బాధ్యత కేవలం తమకు, తమ కుటుంబాలకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఉంటుందని తెలిపారు. ఏ సంస్థకైనా ప్రజలే నిజమైన బలం అని ఆయన పేర్కొంటూ, కొత్తగా చేరిన వారు చిత్తశుద్ధితో, నిజాయితీతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మనం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారు మనపై ఉంచిన నమ్మకాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని చెప్పారు. నిరంతరం నేర్చుకోవడం, అవసరానికి అనుగుణంగా జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో తమ పాత్రలు, బాధ్యతలను మరింత బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడే ఐగాట్ కర్మయోగి వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. ఇటీవల తాను పాల్గొన్న అయిదు దేశాల పర్యటనల విషయాన్ని ప్రస్తావించారు. ఆ దేశాలు భారతదేశం సాధిస్తున్న సాంకేతిక పురోగతిపై ఉత్సాహం వ్యక్తం చేశాయని, దేశంలోని వికాస్ యాత్రలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తున్నాయని పేర్కొన్నారు. సెమీ కండక్టర్, వ్యవసాయం, అధునాతన తయారీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఆవిష్కరణ, హరిత సాంకేతికత, కీలక ఖనిజాలు మరియు విజ్ఞాన సాంకేతిక రంగాలలో చర్చలు, ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఈ రంగాలు రాబోయే సంవత్సరాలలో ప్రపంచ వృద్ధిని తీర్చిదిద్దుతాయని, భారత యువత ఈ మార్పులో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. వివిధ దేశాలతో భాగస్వామ్యాలు యువతకు ప్రపంచవ్యాప్త పరిచయం కల్పించి, కొత్త అవకాశాలు మరియు ఉపాధి మార్గాలను సృష్టిస్తాయని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి నియమితులైన వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, కొత్తగా నియమితులైన వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన 218 మంది అభ్యర్థులు ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ రోజు కేవలం ‘రోజ్‌గార్ మేళా’కు మాత్రమే కాకుండా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో దేశంలోని యువత సాధించే సాధికారతకు ప్రతీక అని పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులు చిత్తశుద్ధితో దేశానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలో చేరుతున్న వేలాది మంది యువతకు రోజ్‌గార్ మేళా ఒక కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు. నియామక పత్రాలను అందుకుంటున్న అభ్యర్థులు కేవలం ఉద్యోగ నియామకాన్ని మాత్రమే కాకుండా, వికసిత భారత్ లక్ష్య సాధనకు తమ వంతు సేవలను అందించేందుకు ఒక బాధ్యతా పత్రాన్ని స్వీకరిస్తున్నారని ఆయన తెలిపారు.

# సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే దీక్షకు దిగుతా

## జిహెచ్ఎంసి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతాం

## తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## రెండో రోజు కొనసాగిన సెంట్రింగ్ కార్మికుల మహాధర్నా



సికింద్రాబాద్, మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే కార్మికులతో పాటు తానూ ధర్నాకు కూర్చుంటానని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద శనివారం రెండో రోజు కొనసాగిన గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ ధర్నా లోఎల్బీనగర్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, వివేకానంద గౌడ్, జనసేన పార్టీ కూకట్పల్లి ఇన్చార్జి సుధీర్, బిజెపి నాయకులు తాడూరు, శ్రీనివాస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ హైదరాబాద్ లో అద్దాల మేడలు కనిపిస్తున్నాయాంటె సెంట్రింగ్ కార్మికుల కృషే నన్నారు. సెంట్రింగ్ కార్మికులు లేకుంటే ఈ అద్దాల మెడలో ఎక్కడవని అన్నారు. తాళ్లు కట్టుకొని గాలిలో వేలాడుతూ ప్రాణాలు ప్రాణంగా పెట్టి పనిచేస్తున్న సెంట్రింగ్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడంఖాయమన్నారు. గుంపు మేస్త్రి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఆగమవుతున్నారని, అందుకే గుంపు మేస్త్రి హఠావో తెలంగాణ బచావో అని పిలుపునిచ్చారు. హైడ్రా వచ్చిన తర్వాత నోటీసులు లేకుండా ఇండ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. దీంతో సెంట్రింగ్ పని చేస్తున్న కార్మికులు మెటీరియల్ విషయంలో ఎంతో నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చారు.

మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా లేరని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వానికి దోచుకోవడమే తప్ప ప్రజల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలనని మండిపడ్డారు. 15 రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల సమస్య సమస్యలు పరిష్కరించకుంటే చలో సెక్రటేరియట్, చలో అసెంబ్లీ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అధికమైన ఎండ, వేడిని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున పాల్గొన్న సెంట్రింగ్ కార్మికులకు బోరబండ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాక్సూద్ ఉచిత భోజన మంచినీటి సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పి కృష్ణ, చైర్మన్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల ప్రవీణ్, కనకరాజు గౌడ్, మహమ్మద్ అహ్మద్,మహమ్మద్ మక్సూద్, వెంకటేష్, అమీరుద్దీన్, ఫక్రుద్దీన్ లతోపాటుగా వందలాదిమంది సెంట్రింగ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నాగారం డివిజన్ రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నాగారం, మే 23:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న డంపింగ్ యార్డ్ సమస్య, స్ట్రీట్ లైట్లు లేకపోవడం, ఎస్టీపీ, మౌలిక వసతుల కొరత తదితర అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ముప్పు శ్రీనివాస్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజేటి వేణుగోపాల్, బ్లాక్ చైర్మన్లు, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శేషసాయి నగర్‌లో రూ.64 లక్షలతో అభివృద్ధి పనులు

### - ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ శేషసాయి నగర్‌లో రూ.64 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి త్వరలో సీసీ రోడ్ల పనులు కూడా ప్రారంభం. ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం రోజు శేషసాయి నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజిత రూ.64 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: "శేషసాయి నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఇక ఉండదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే రూ.64 లక్షలతో సీసీ రోడ్ల పనులు కూడా పూర్తి చేస్తాం. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు స్పష్టం చేశాం. ఉప్పల్‌లో ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం" అని అన్నారు. కాలనీ వాసులు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న రజిత గారికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషసాయి నగర్ కాలనీ అధ్యక్షులు అచ్చన శ్రీనివాస్ , నర్సయ్య, రాకేష్ నాయక్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్, సల్ల ప్రభాకర్ రెడ్డి,పూజారి హనుమంతు, వేణుగోపాల్ రెడ్డి, విప్లవ రెడ్డి, హనుమంతు, చారి, నవీన్, వంక మాధవ, శ్రావణి, వంశీ, మౌనిక, అనుష, భాస్కర్, తుమ్మల దేవేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే): నగరంలోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద "గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు" ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ హాజరై ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలమని, సెంట్రింగ్ కార్మికులంతా ఒకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడినప్పుడే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమవుతాయన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి శాశ్వత గుర్తింపు కార్డుతో పాటు 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి 3000 రూపాయల పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలి. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడికి ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలి.

నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుంచి ప్రభుత్వ వారి చెల్లించి నష్టపరిహారాన్ని 20 లక్షలకు పెంచాలి. సంక్షేమ బోర్డు తో సంబంధం లేకుండా సెంట్రింగ్ కార్మికుడు ప్రమాదాల బారిన పడితే పోలీస్ స్టేషన్లో నమోదైన ఎఫైర్ ప్రామాణికంగా చేసుకొని నష్టపరిహారం చెల్లించాలి. సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు బిఆర్ఎస్ పార్టీ వారికీ మద్దతుగా నిలిచి సెంట్రింగ్ కార్మికుల సమస్యల పై పోరాడేందుకు టిఆర్ఎస్ పార్టీ వారికి మద్దతుగా ఉంటుందని అన్నారు. భవన నిర్మాణ ప్రాంతాలలో తరచూ సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనానికి గురవుతుంది, అట్టి మెటీరియల్ను దొంగిలించిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సెంట్రింగ్ మెటీరియల్ ను దొంగతనంగా కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైల్వే మెటీరియల్ మాదిరిగానే సెంట్రింగ్ మెటీరియల్ కు ప్రత్యేక గుర్తింపునిస్తూ దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రింగ్ పద్ధతిలో ఉన్న వారికి ప్రతి అమావాస్యకు చట్టబద్ధంగా సెలవుదినంగా ప్రకటించి కార్మిక మరియు పోలీస్ శాఖల సహకారం అందేలా చూడాలి. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ, చైర్మన్ ఎస్ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి. చాంద్ పాషా, జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, షాపూర్ నగర్ జోన్ అధ్యక్షులు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షులు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్. సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం.వీరేష్, శివశంకర్, శ్రీనివాస్, వివిధ వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు బి.యాదగిరి, పి.వీరేష్, వి.రాకేష్, ఈశ్వర్, కృష్ణ, మహంకాళి రావు, సత్యనారాయణ, ముని, సంజీవులు వెంకటేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

### ఏబీవీపీ ఓయూ ప్రెసిడెంట్ గెల్లు శేఖర్ డిమాండ్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుల నియామకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఓయూ ఏబీవీపీ ప్రెసిడెంట్ గెల్లు శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితిలో పెద్దగా మార్పులు చోటుచేసుకోలేదన్నారు. రెండు ప్రభుత్వాలు మారినా యూనివర్సిటీల అభివృద్ధి, అధ్యాపక నియామకాల విషయంలో స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇటీవల రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి యూనివర్సిటీలో రిక్రూట్మెంట్ చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నోటిఫికేషన్ విడుదల కాకపోవడం విద్యార్థులను నిరాశకు గురిచేస్తోందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మొత్తం సుమారు 1268 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా ప్రస్తుతం కేవలం 312 మంది రెగ్యులర్ ప్రొఫెసర్లతోనే యూనివర్సిటీ నడుస్తోందని పేర్కొన్నారు. అధ్యాపకుల కొరత కారణంగా పరిశోధన రంగం తీవ్రంగా దెబ్బతింటోందని, విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అనేక విభాగాలు గెస్ట్ ఫ్యాకల్టీ ఆధారంగా నడుస్తుండటం వల్ల విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పీజీ, పీహెచ్డీ విద్యార్థులు సరైన గైడెన్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని గెల్లు శేఖర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలస్యం చేయకుండా రిక్రూట్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మూడు నెలలుగా ఏరులైన్ పారుతున్న డ్రైనేజీ

కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే): దుండిల్ సర్కిల్ బౌరంపేట మల్లన్న గుడి దగ్గర ప్రధాన రహదారిపై గత రెండు మూడు నెలలుగా ఏరులైన్ పారుతున్న డ్రైనేజీ దుర్గంధంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు ఇదే స్థలంలో రేపు ఆదివారం సంత కూరగాయల మార్కెట్ దేవాలయంలోకి వెళ్తున్న డ్రైనేజీ లేరు పట్టింపు లేని అధికారులు చిన్నచిన్న రూములు షెడ్లు ఎక్కడో సందు గొందుల్లో నిర్మించే నిర్మాణాల పెడుతున్న దృష్టి ప్రధాన రహదారిపై ఇంత దారుణమైన స్థితిలో డ్రైనేజీ ఉంటే అధికారులకు కనిపించడం లేదా ఈరోజే తక్షణమే సమస్యకు స్వస్తి పలకాలని లేకపోతే రేపు ఆదివారము ఇక్కడ కూరగాయల మార్కెట్ నిర్వహించడం జరిగింది ప్రజలు ఆగ్రహానికి గురి కావద్దని అధికారులకు విన్నవిస్తున్నాను.



## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే )బీ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు.



## జీడిమెట్ల సర్కిల్‌లో సెన్సస్ హౌస్ లిస్టింగ్ పనులపై సమీక్షా సమావేశం

కుత్బుల్లాపూర్ మే 23(వాయిస్ టుడే ): శ్రీ శంకర్ సింగ్ , సెన్సస్ చార్జ్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కల్-55, కుత్బుల్లాపూర్ జోన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యర్వంలో లో సెన్సస్ నోడల్ ఆఫీసర్లు మరియు సెన్సస్ సూపర్‌వైజర్లతో జీడిమెట్ల సర్కల్ ఆఫీసు లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిని సమగ్రంగా సమీక్షించిన క్షేత్రస్థాయిలో సర్వే పనులను సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని, తమ పరిధిలోని ప్రతి ఇంటిని గడువులోగా 100% నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ల లకు మరియు ఏనుమెరటోర్స్ కు సెన్సస్ ఫీల్డ్ లో ఉన్న సమస్యలను నివృర్తి చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అందరూ సెన్సస్ సూపర్‌వైజర్ల మరియు, సెన్సస్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం 24 మే 2026



## పోచంపల్లి ప్రద్రర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించనున్న పోచంపల్లి ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఉన్నారు.కళను, హస్తకళను, సాంస్కృతిని ప్రతిభంభించే పోచంపల్లి దారంతో సాంప్రదాయ చేతితోనేయబడిన ప్రదర్శన జూన్ ,5,6,7 తేదీ లో హైటెక్స్, హైద్రాబాద్ లో కలదని ఆహ్వాన పత్రికను శ్రీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో పాటు తదితరులు ఉన్నారు.



**యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ.99.55 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు..యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో వేద పాఠశాల భూమిపూజ కార్యక్రమం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరుల దృశ్యం.**

- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి)

## బస్వాపురం రిజర్వాయర్లో భూములు కోల్పోయిన తిమ్మాపురం గ్రామ నిర్వాసితులకు డబ్బులు మంజూరు చేయించాలి సీఎంకు వినతి

:- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం డైనమిక్ లీడర్ ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి కీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.. నరసింహ సాగర్ బస్వాపూర్ రిజర్వాయర్ తిమ్మాపురం గ్రామంలో భూ నిర్వాసితులు, గ్రామ సర్పంచి ఎడ్ల వెంకటరెడ్డి.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ డబ్బుల కొరకు మిగిలిన భూముల కొరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఏఎ కి వివరించి.. అక్కడ గ్రామ ప్రజల సమస్యలు వివరించి ప్యాకేజీ డబ్బులు ఇవ్వాలని, మిగిలిన భూములకు డబ్బులు ఇవ్వాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి సీఎంను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తిమ్మాపురంగ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

హైదరాబాద్, మే 23: మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఈ ఏడాది కూడా విద్యార్థుల ప్రభంజనం కొనసాగింది. మేడిపల్లి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభకు మరోసారి అద్దం పడుతున్నది. ఇందులో భాగంగా జె.అభిషేక్ (590) మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. ద్వితీయ స్థానంలో కే. ప్రణమ్య, వి.సాయి శ్రీ హంసిని , ఎస్.సాయి శ్రీ (586) తృతీయ స్థానంలో జి. వైష్ణవి, పి శివమేధ (585), ఎ.సిరి చందన, జి.గగన్ కుమార్, జీ.తనుష్ (584) మార్కులు సాధించారు. వీటితో పాటు 550 కి పైగా మార్కులు 62 మంది విద్యార్థులు, 500 కు పైగా మార్కులు 101 మంది విద్యార్థులు 101, మొత్తం 132 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మేడిపల్లి శాఖ యావరేజ్ 533 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నారాయణగూడ జోన్ ఏ.జీ.ఎం మొఘల్ నూర్ మహమ్మద్ అలీ, ఆర్.ఐ బండి వెంకట్, అకాడమిక్ కో.ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాలు భవిష్యత్తులో బలమైన పునాది అవుతాయని ఇలాగే మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై వారి తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటుతూ విద్యారంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

## కూకట్‌పల్లిలో భూదాన్ భూముల వివాదం

### - ఎంపీ ఈటెలకు ప్రజల వినతి



కూకట్‌పల్లి : మే 23(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఆచార్య వినోబాభావే పురం (ఏవీబీ పురం)తో పాటు భూదాన్ బోర్డుకు సంబంధించిన స్థలాలను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక ప్రజలతో కలిసి ఎంపీకి భూదాన్ భూముల సమస్యలను వివరించారు. స్థానికులు మాట్లాడుతూ, భూదాన్ బోర్డుకు సంబంధించిన భూములను పేద, మధ్యతరగతి ప్రజలకు విక్రయించి డబ్బులు వసూలు చేశారని, ప్రస్తుతం ఆ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే సమయంలో అవి ఐడీపీఎల్‌కు చెందిన భూములని చెబుతూ ఐడీపీఎల్, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మోసపోయామని తమ గోడును ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లిలో సుమారు 26.6 ఎకరాల భూదాన్ భూమి ఉందని, పేదలు మరియు మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని చెప్పి తప్పుడు హామీలు ఇచ్చారని ఆరోపించారు. ఈ అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్థానిక దళితులు, పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నా ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పేదలకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక దళితులు మరియు ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుదూర్‌పురా టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా రాజేష్ గైక్లార్డ్



హైదరాబాద్, మే 23: టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవిత ఆశీస్సులతో బహదూర్ పురా టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా రాకేష్ గైక్వాడ్ (సోను భాయి) టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా సోను భాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు కవితకు హృదయపూర్వక తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి చేరే వేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. బహదూర్ పురా ప్రాంత అభివృద్ధి, యువతకు ప్రోత్సాహం, మహిళా సాధికారత కోసం ప్రత్యేకంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ జెండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా సోను భాయి తెలిపారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండాను బహదూర్ పురా నియోజకవర్గంలో ఎగిరే విధంగా కృషి చేస్తానని తెలిపారు.




## దళిత శక్తి రాజకీయ శక్తిగా మారాలి

**బీసీ వర్గాలతో కలిసి అధికారం చేపట్టాలి**

**పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందజేయాలి**

**జూన్ 15 నుంచి దేశ వ్యాప్తంగా సదస్సులు, ర్యాలీలు బహిరంగ సభలు**

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు**

హైదరాబాద్,మే 23: దళిత శక్తి రాజకీయ శక్తిగా మారి బీసీ వర్గాలను కలుపుకుని రాబోయే రోజుల్లో అధికారం చేపట్టాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. శనివారం నారాయణగూడలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పేదల బతుకులు మారాలంటే విద్య, వైద్యం ఉచితంగా అందజేయాలన్నారు. ప్రజలు వీటి కోసమే లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతున్నారన్నారు. ఉద్యోగాలు చేసే వారు కూడా తమ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాతా కూడా దళిత, బహుజన వర్గాల బతుకులు మాత్రం మారలేదని అన్నారు. దళితులంతా ఐక్య రాజకీయ శక్తిగా మారాలి అని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పల్లెల్లోకి వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. దేశంలో దళిత బహుజన ప్రజలకు దోపిడీ కులాల పాలనలో ఆర్థిక, సామాజిక, రాజకీయ, జీవన రంగాల్లో తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతున్నా మనువాద పాలకులు పట్టించుకోవటం లేదని, దళిత కులాలకు రక్షణ కల్పించకుండా దోపిడీ కుల నిందితులకు రక్షణ కల్పిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయడం లేదని అన్నారు. రాజ్యాధికార సాధన కోసం జూన్ 15వ తేదీ నుంచి 2027 అక్టోబర్ 14వరకు దేశ వ్యాప్తంగా సదస్సులు, సభలు, ర్యాలీలు, పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. దళిత బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు బి. ధర్మరాజు, పి.మోహన్ రావు, వినోద్ పాల్గొన్నారు.

## న్యాయవాదిని హతమార్చిన దుండగలను తక్షణమే అరెస్ట్ చేయాలి

### తెలంగాణ లాయర్స్ ఫోరం డిమాండ్

హైదరాబాద్ : మే 23(వాయిస్ టుడే): న్యాయవాది కాజా మోయుద్దిన్ ను హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ లాయర్స్ ఫోరం అధ్యక్షులు కె వినోద్ కుమార్, కార్యదర్శిలు ఆర్ మహేందర్, అబ్దుల్ ఖదీర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకు న్యాయవాదులపై దౌర్జన్యాలు పెరిగిపోతూ వారిని దారుణంగా హతమారుస్తున్న ప్రభుత్వం న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలు చేయకపోవడం న్యాయవాదుల పట్ల ప్రభుత్వానికి గల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని లేనిచో తెలంగాణ వ్యాప్తంగా న్యాయవాదులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని. ఆ పై జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు.

## కూకట్‌పల్లి ప్రజల ఇళ్ల సమస్యలపై మంత్రి పొంగులేటిని కలిసిన బండి రమేష్



కూకట్‌పల్లి :మే 23(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ భేటీలో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వసంత్ నగర్ పరిధిలోని సర్వే నెంబర్లు 145, 163లో ఉన్న ఐడీపీఎల్ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ఎన్ఆర్ఎస్ఏ కాలనీలకు సంబంధించిన సమస్యలను బండి రమేష్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా అక్కడి ఇళ్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, అలాగే గత సంవత్సరం కాలంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల నిర్మాణాలకు కూడా అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని వివరించారు. దీంతో దాదాపు 40 ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి, అధికారులతో స్వయంగా మాట్లాడి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బండి రమేష్ పేర్కొన్నారు

## ఉద్యమకారులను మోసం చేస్తే మరో ఉద్యమం తప్పదు

### ఆర్.వి. మహేందర్ కుమార్ హెచ్చరిక

హైదరాబాద్ : మే 23(వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్ అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఉద్యమకారులకు న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకుడు ఆర్.వి. మహేందర్ కుమార్ విమర్శించారు. ఇటీవల అర్హులైన ఉద్యమకారులను గుర్తించేందుకు మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటివరకు కమిటీ ఎలాంటి పనులు ప్రారంభించలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాల వారీగా 33 జిల్లాల్లో పర్యటించి సమాచారం సేకరిస్తామని చెప్పడం కాలయాపనగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యమకారులకు న్యాయం చేయాలనే ఉద్దేశం ఉందా? లేక కేవలం ఆలస్యం చేయడానికే కమిటీ ఏర్పాటు చేశారా? అనే సందేహాలు ఉద్యమకారుల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఉద్యమకారులకు తక్షణమే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో ఉద్యమానికి సిద్ధమవుతామని ఆర్.వి. మహేందర్ కుమార్ హెచ్చరించారు.

## సెంట్రింగ్ కార్మికుల డిమాండ్లకు జనసేన మద్దతు

### ధర్నా శిబిరంలో ప్రేమ్ కుమార్ సంఘీభావం



కూకట్‌పల్లి : మే 23(వాయిస్ టుడే): హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద గత రెండు రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు మరియు గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మద్దతు ప్రకటించారు. సంఘం సభ్యులు మద్దతు కోరిన వెంటనే ధర్నా ప్రదేశానికి చేరుకున్న ప్రేమ్ కుమార్, కార్మికులను పరామర్శించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సెంట్రింగ్ కార్మికులకు ప్రస్తుతం అమలవుతున్న రూ.31 రేటును రూ.51కు పెంచాలని, కార్మికుల కుటుంబాల భద్రత కోసం రూ.10 లక్షల ఇన్సూరెన్స్‌ను రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ పథకాలు అమలు చేసి, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. శ్రమజీవుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసిన ఆయన, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అలాంటి కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరియు తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు, కొల్లా శంకర్, బోగాది వెంకటేశ్వరావు, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, మాధవ్ రావు, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు, జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..


# ఏబీవీ పురం భూదాన్ బాధితులకు ఎంపీ ఈటల భరోసా

## సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న హామీ



కూకట్‌పల్లి : మే 23(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఏబీవీ పురం భూదాన్ బాధితులకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ భరోసా కల్పించారు. స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, బాధితులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఒక "మినీ ఇండియా"లా మారిందని, వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన పేద ప్రజలు ఇక్కడ జీవిస్తున్నారని అన్నారు. ఇండ్లలో పని చేసే మహిళలు, కూలీలు, చిన్న ఉద్యోగాలు చేసుకునే వారికి సొంత ఇల్లు కట్టుకునే స్థోమత లేక ప్రభుత్వ, భూదాన్, దేవాలయ భూములపై చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలు 300--400 గజాల స్థలం కాదు, కేవలం 60--70 గజాల స్థలంలో సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఇలాంటి పేద కాలనీలు ఏర్పడ్డాయని, ఏబీవీ పురం కూడా అందులో ఒకటని తెలిపారు. ప్రస్తుతం 7 ఎకరాల్లో ప్రజలు నివసిస్తుండగా, మరో 17--18 ఎకరాల్లో సుమారు 850 మందికి 60 గజాల చొప్పున స్థలాలు ఇవ్వాలని డిమాండ్ ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇది భూదాన్ భూమి అంటుండగా, ఐడీపీఎల్ సంస్థ తమ భూమి అని చెబుతోందని, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఐడీపీఎల్ అధికారులు కలిసి చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్థానిక ఎంపీగా ఈ సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తానని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కోసం ఖర్చు పెట్టే స్థోమత పేదలకు లేదని, లంచాలు లేకుండా న్యాయబద్ధంగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. భూదాన్ భూములను అమ్మే హక్కు ఎవరికి లేదని, అవి కేవలం పేదలకు మాత్రమే కేటాయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వాలు పేదల బాధలను అర్థం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కాంతారావు, శ్రీకర్ రావు, పీట్ల మనోహర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం సాగే ప్రక్రియగా మార్చుకున్నాం: పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మే 23 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం సాగే ప్రక్రియగా మార్చుకున్నామని, ప్రజల సమస్యలకు వెనువెంటనే స్పందిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం సీతాఫలమండీ డివిజన్ లో పద్మారావు గౌడ్ శనివారం విస్తృతంగా పర్యటించి కోటి 25 లక్షల రూపాయల ఖర్చుతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. చిలకలగూడా, వేంకటేశ్వర నగర్, ఉప్పరి బస్తి, బ్రాహ్మణ బస్తీ ప్రాంతాల్లో సీ సీ రోడ్డు, సివరేజీ లైన్ ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించిన ఘనత తమదేనని , ప్రజలు నిరంతరం తమకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ప్రజలు తమ అవసరాలకు సీతాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామాల హేమ మాట్లాడుతూ ఏం. ఎల్. ఏ. పద్మారావు గౌడ్ సహకారంతో సీతాఫలమండీ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నేత రామేశ్వర గౌడ్ వివిధ విభాగాల అధికారులు వేణు, కుశాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## నూతన సీఐ కర్రే స్వామికి జర్నలిస్టుల స్వాగతం

### ప్రజల పక్షాన నిలవాలని ఆకాంక్ష

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 23 : వరంగల్ తూర్పు లో పనిచేస్తున్న మాల జర్నలిస్టులు శనివారం ఆజంజాహీ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కొత్త సీఐగా బాధ్యతలు చేపట్టిన కర్రే స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పర్యావరణ హితంగా ఓ పూలమొక్కను బహూకరించి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నిత్యం ప్రజల పట్ల అత్యంత నిబద్ధతతో వ్యవహరించాలని వారు ఆకాంక్షించగా.. సీఐ సైతం ఓ స్థానికుడిలా అంతే సానుకూలంగా స్పందిస్తూ అందరి సహకారంతో బాధ్యతగా ముందుకు సాగుతానని భరోసా ఇచ్చారు. సీఐ ని కలిసిన వారిలో బండి రవి,జక్కుల విజయ్ కుమార్, నీలం శివ,రవి తేజ,కిరణ్ కుమార్, బందెల కృష్ణ,క్రాంతి ఉన్నారు.

## పారిశ్రామిక సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నర్సాపూర్, ( వాయిస్ టుడే) : పారిశ్రామిక సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. కార్మికుల దినసరి వేతనాలు పెంచడానికి హర్షిస్తూ శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచనూర్ పారిశ్రామికవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత బియర్స్ ప్రభుత్వం కార్మికుల గురించి శ్రామిక సంక్షేమాన్ని మరిచి దోపిడీకి ఎగబడ్డదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు శ్రామికుల వేతనాలు పెంచడం పై హర్షం వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసరాలకు అనుగుణంగా శ్రామికుల జీతాలు పెరగవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నాలుగు కేటగిరీలుగా కార్మికులజీతాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. పెంచిన జీతాలు కార్మికులకు అందేలా చూడడానికి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అంతేకాకుండా పేదవారికి కూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకు అనుగుణంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు జూన్ 2న కొత్త ఆసరా పింఛన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కృష్ణ, దుర్గా రెడ్డిమైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హకిమ్,గుండ్ల మాచనూర్ సర్పంచ్ శ్రీహరి, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షులు మణిదీప్, కృష్ణచార్ల సందీప్, సర్పంచులు బండమీది రాజు, మమతా శివ, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ యువ నాయకులు ప్రసాద్ భాస్కర్, కృష్ణ, బాలరాజు, వీరేశం, కృష్ణ, నాగేష్, మల్లేష్, ఆంజనేయులు,రంజిత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివరాజ్, సిద్ధిక్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ర నాయకుల ఆశీస్సులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నల్గొండ జిల్లా బోడస్వామి

నల్గొండ మే23 (వాయిస్ టుడే): నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా రెండోసారి ఎన్నికైన సందర్భంగా బోడ స్వామి నల్గొండ జిల్లాకు చెందిన అగ్ర నాయకులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బోడస్వామి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపేతం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ప్రతి గడపగడపకు తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన అభివృద్ధి చెందింది తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ లను హైదరాబాదులో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## పాలీసెట్ ఫలితాల్లో శివనగర్ గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ

### -రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధన

### -గోల్డెన్ ఓఖీక్ స్కూల్ చైర్మన్ గంట రవికుమార్ హర్షం




వరంగల్ ( వాయిస్ టుడే) మే 23 : తెలంగాణ పాలీసెట్ (గ్రూహ్జజు) ఫలితాలు శనివారం నాడు విడుదల కాగా ఈ ఫలితల్లో నగరం లోని శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థి నామాల లోకేష్ అసాధారణ ప్రతిభ కనబరిచారు. కఠినమైన పోటీతో కూడిన ఈ పరీక్షలో సదరు విద్యార్థి రాష్ట్రస్థాయిలోనే 1వ ర్యాంక్ సాధించి సరికొత్త రికార్డు సృష్టించారు. పాఠశాలలో అందించిన నాణ్యమైన విద్యాబోధన, ప్రత్యేక ప్రణాళికలు మరియు ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ర్యాంక్ సాధ్యమైందని విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ విద్యార్థి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల మేనేజ్‌మెంట్ మరియు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన ఈ ఘన విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభావంతుడని, క్రమశిక్షణ, కష్టపడే తత్వమే ఈ రోజు రాష్ట్రస్థాయిలో ఇంతటి ఉత్తమ ర్యాంక్ రావడానికి కారణమని కొనియాడారు. అహర్నిశలు శ్రమించి ఈ విజయాన్ని అందుకున్న విద్యార్థిని, అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.




## వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభం

### 530 మంది క్రీడాకారులతో జోష్‌గా ప్రారంభమైన జిల్లా స్థాయి పోటీలు

కూకట్‌పల్లి, మే 23(వాయిస్ టుడే): వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని ఎస్ ఎల్ వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్న జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రావు, వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్‌తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వికారాబాద్ జిల్లా నుంచి రికార్డు స్థాయిలో క్రీడాకారులు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనడం హర్షణీయమన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అభివృద్ధికి అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్, కార్యదర్శి యు.వి.ఎన్. బాబు, సభ్యులు సుబ్బారెడ్డి, విజయ్‌కుమార్, పీవీఎల్ కుమార్, ఏ.వి. రమణా రెడ్డిలు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే అకాడమీ నిర్వాహకులు, చీఫ్ కోచ్ జయంత్, ఎం. రామరాజు, సాయితేజలను అసోసియేషన్ ప్రత్యేకంగా అభినందించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ, ప్రోత్సాహం అందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సమిష్టి కృషి ఫలితంగానే ఈ ఏడాది ఏకంగా 530 మంది క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ స్థాయిలో పాల్గొనడం వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ యువ క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, క్రీడాకారులు విజయం సాధించాలనే లక్ష్యంతో తమ ప్రతిభను కనబరిచారు. అధికారులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా బ్యాడ్మింటన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న నిర్వాహకులు, కోచ్‌లు, అసోసియేషన్ ప్రతినిధుల కృషితో ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతంగా ప్రారంభమై క్రీడా వర్గాల్లో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.




## పోలీస్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ విజేతలను అభినందించిన డీజీపీ

నాచారం (వాయిస్ టుడే):ఉత్తరప్రదేశ్లోని లక్నో నగరంలో ఈ నెల 9 నుంచి 13 వరకు నిర్వహించిన '2వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ 2025-26' లో తెలంగాణ పోలీస్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి పోటీల్లో నైపుణ్యం, పట్టుదల, అత్యుత్తమ క్రీడా స్ఫూర్తిని చాటిన రాష్ట్ర పోలీన్ క్రీడాకారులు ఒక స్వర్ణం, నాలుగు రజతాలు, ఏడు కాంస్యాలతో కలిపి మొత్తం 12 పతకాలను కైవసం చేసుకుని రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో విజేతలుగా నిలిచిన క్రీడా బృందం శుక్రవారం డీజీపీ శ్రీ సి.వి. ఆనంద న్ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా డీజీపీ విజేతలను ప్రత్యేకంగా అభినందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ జాతీయ పోటీల్లో మధ్యప్రదేశ్లోని భోపాల్లో నిర్వహించిన 'ఇండియా ఓపెన్ షూటింగ్ కాంపిటీషన్' మాస్టర్స్ కేటగిరి రైఫిల్ అండ్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ బి. జేమ్స్ బాబు కూడా ఈ సమావేశంలో డీజీపీని కలిశారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ, స్పోర్ట్స్, డాక్టర్ గజరావు భూపాల్, క్లస్టర్ టీమ్ మేనేజర్ మరియు డీసీపీ జి. నరసింహారెడ్డి, తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ ఆఫీసర్ మరియు డీఎస్పీ డాక్టర్ ఆర్.వి. రామారావు, 13వ బెటాలియన్ టీజీఎస్పీ ఆర్ఎస్ఐ మరియు టేబుల్ టెన్నిస్ కోచ్ ఎ. అశోక్లు పాల్గొన్నారు.




## సిద్ది వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ శ్రీపురం సన్నిధి 50 ఎకరాల HMDA RERA ఆమోదిత ప్రాజెక్ట్ స్వర్ణగిరి బ్రోచర్ ఆవిష్కరణ

నాచారం (వాయిస్ టుడే) శ్రీపురం సన్నిధి 50 ఎకరాల ఎవీణూా =జు=ూా ఆమోదిత ప్రాజెక్ట్ స్వర్ణగిరి బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మా శ్రీ సిద్ది వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ ఉప్పల్ భగాయత్ హైదరాబాద్‌లో సొంత భవనం 1వ అంతస్తులో మా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కాసర్ల మహేందర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గుర్రం రఘుమా రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ దేవిరెడ్డి సత్తిరెడ్డి, ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ శ్రీ లక్ష్మీపురం వేణు గోపాల్, బిజినెస్ కోచ్ శ్రీ శ్రావణ్ వర్మ మరియు అతిరథ మహారథులు ు మా టీమ్ లీడర్లు మరియు మార్కెటింగ్ అసోసియేట్స్ మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్యాంగ్ లీడర్ టీమ్ లీడర్ శ్రీ అరివిశెట్టి శ్రీనివాస్, సంతోషి, వనజ, డేవిడ్ రాజ్, నవీన్ గౌడ్, గణేష్, దేవరాజు కృపాకర్ రాజ , బండారి విశ్వం గౌడ్ తదితరులు మా గ్యాంగ్ లీడర్ టీమ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

**లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే) : జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## చేయూత లబ్ధిదారులు తప్పనిసరిగా 'లైవ్ అథెంటికేషన్' చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ 4వ వార్డులో ముమ్మరంగా పింఛన్ల వెరిఫికేషన్.. స్వయంగా పరిశీలించిన చైర్మన్, కౌన్సిలర్ తోట రాజు**

**పింఛన్ దారుల సంక్షేమమే ధ్యేయం: వేములవాడలో వేగంగా సాగుతున్న బయోమెట్రిక్ నమోదు ప్రక్రియ**



రాజన్న సిరిసిల్ల (వాయిస్ టుడే) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల లైవ్ అథెంటికేషన్, ధ్రువీకరణ ప్రక్రియ వేములవాడ పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. శనివారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నిర్వహిస్తున్న అన్ని రకాల పింఛన్ లబ్ధిదారుల ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ తోట రాజుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల బయోమెట్రిక్ వివరాల నమోదును పర్యవేక్షించి, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. లబ్ధిదారులకు పింఛన్లు ఎటువంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా అందాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టిందని తెలిపారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఆధార్ కార్డుతో లైవ్ అథెంటికేషన్ పూర్తి చేయించుకోవాలని సూచించారు.

ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, కాబట్టి లబ్ధిదారులందరూ అప్రమత్తంగా ఉండి గడువులోగా వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. వార్డులోని పింఛన్ లబ్ధిదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని, ఇంకా ఎవరైనా ఆధార్ అప్‌డేట్ చేసుకోని వారు ఉంటే వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలనేదే తమ లక్ష్యమని ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం

**అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం , మే 23( వాయిస్ టుడే): అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు. గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అదేవిదంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్-బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు. పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు. సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్, ఏసీపీ సాంబరాజు, ఇన్స్పెక్టర్ శ్రీహరి, ముత్తులింగం, సర్వయ్య, ఎస్సై లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు చేసే అర్హత నీకు లేదు..!

**హమాలీల కష్టార్జితాన్ని దోచుకున్న వారిని ప్రజలు క్షమించరు**

**రైతులను నిలువునా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**కామన్ రకం పేరుతో రూ.20 కోతపై ఆగ్రహం**

**- బి,ఆర్,ఎస్ పార్టీ శ్రేణుల ఘాటు హెచ్చరిక**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-23 ( వాయిస్ టుడే): సుల్తానాబాద్, రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఎక్కడ లేని విధంగా ఒక పెద్దపల్లి నియోజకవర్గం లోనే రైతులను నిలువునా దోస్తునారని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పారుపల్లి గుణపతి, అనుమాల బాపూరావు, మైలారం నారాయణలు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రైతులను ఆదుకుంటున్నామని,గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని ఆధారాలతో సహా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరూపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగతంగా అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఇది వారికి మంచి పద్ధతి కాదని అన్నారు. మక్కలు వడ్లు రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని చెప్పుతున్న నాయకులు సూపర్ ఫైన్ వడ్లకు 23 69 ఇవ్వాల్సి ఉండగా అధికారులు మిల్లర్లు కుమ్మక్కై అన్ని వడ్లను కామన్ రకంగా కొనుగోలు చేస్తూ ఇరవై రూపాయలు కటింగ్ చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. లక్షల క్వింటాల్లో వడ్లు కొనుగోలు చేసిన ప్రభుత్వం ఇరవై రూపాయల డబ్బు ఎవరి జేబులోకి వెళుతుందో చెప్పాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో గతంలో మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి శిలాఫలకాలు వేసుకుంటూ ఊరు నిండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. శిలాఫలకాలే తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. ప్రస్తుత గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, దాసరి మనోహర్ రెడ్డి పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైనది కాదని గతంలో తాను సర్పంచ్ గా ఉన్నప్పుడు తాహసిల్దార్ సంతకం సైతం ఫోర్జరీ చేసిన చరిత్ర తనదని పోచమ్మ కుంటను కబ్జా చేశాడని గోదాములలో మూడు వందల మంది హమాలీల వద్ద కమిషన్లు తీసుకున్న చరిత్ర ఆయనకు ఉందని ఆరోపించారు. హమాలీలను దోచుకున్న వ్యక్తి అభివృద్ధి ప్రదాత పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వీటితోపాటు సొంత గౌడ కులస్తుల నుండి బ్రాండ్ షాపుల పేరు మీద తొమ్మిది లక్షల రూపాయలు డెబ్బై మంది వద్ద వసూలు చేసి ఎవరికి లాభాలు ఇవ్వకుండా కనీసం వారు ఇచ్చిన తొమ్మిది లక్షలు ఇవ్వకుండా ఐదు నుండి ఆరు లక్షలు ఇస్తూ ఇప్పటికీ అనేకమందికి డబ్బులు ఇవ్వని చరిత్ర అని అన్నారు. బ్రాండ్ షాప్ లో దాచుకున్న డబ్బులు ఆరు కోట్ల ముప్పై లక్షలు ఉన్నాయన్నారు. సర్పంచ్ గా ఉన్న సమయంలో ఇరవై లక్షల రూపాయల స్కాం జరిగిందని పేర్కొన్నారు. నీరుకుల రోడ్డులో గల అయ్యప్ప గుడిలో ఎనభై లక్షల రూపాయలు వసూలు చేసి దాసుకున్నారని అలాగే ప్రత్యేక అధికారి పాలనలో గ్రామపంచాయతీలో ముప్పై మంది నుండి యాభై వేల రూపాయలు వసూలు చేసి గ్రామపంచాయతీలో ఉద్యోగస్తులుగా నియమించాడని ఇరవై ఆరు లక్షల రూపాయల గ్రామపంచాయతీ సొమ్మును స్కామ్ చేశాడని ఆరోపించారు. ఇవే కాక ఇంకా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తి కేవలం ఎమ్మెల్యే మెప్పుకోసం తన గ్రంథాలయ చైర్మన్ పదవిని కాపాడుకోవడం కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇకముందు మచ్చలేని నాయకుడు దాసరి మనోహర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాను చేసిన తప్పులను పత్రికాముఖంగా వెల్లడించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని శాస్త్రి నగర్ అయ్యప్ప దేవాలయంలో తడిబట్ట స్థానంతో నిరూపిస్తామని నీవు నీతివంతుడివని నిరూపించుకుంటావా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, అనుమాల బాబురావు, కూకట్ల గోపి, నాయకులు పసేడ్ల సంపత్,తిప్పారపు దయాకర్, గందే మల్లికార్జున్, పోల్సాని శ్రీనివాస్, మహమ్మద్ రఫీక్, ఎండి వహీద్, కాంపల్లి రాజు,చొప్పరి అరుణ్ కుమార్, ఆరేపల్లి సర్వేశ్, ఆరేపల్లి రాకేష్, కాంపల్లి రాజు, లతోపాటు పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం మే-23( వాయిస్ టుడే): ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన - - కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్-2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని, ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించి నప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు, కొందరికి సంగీతం, నృత్యం, మరికొందరికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు.

అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు. జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి, కోచ్ లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా వొడితల ప్రణవ్

**- మానవత్వాన్ని చాటుతూ,కార్యకర్తలకు ఆపదవస్తే ముందుటాడని మరోసారి రుజువు**

జమ్మికుంట మే 23 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త తన కుటుంబంగా భావించి,కార్యకర్తలకు ఆపద వస్తే ముందుండి ఆ కుటుంబానికి పెద్ద దిక్కులాగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ నిలబడ్డారని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మహమ్మద్ సలీం పాషా కుటుంబానికి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రణవ్ జమ్మికుంట కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల ద్వారా శనివారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనుకాగా వారిని నాయకులు ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలో ఒకడిగా ఉన్న సలీం పాషా మరణం బాధాకరమని,కార్యకర్తలకు భరోసాను ఇస్తూ హుజూరాబాద్ ఇంచార్జి ప్రణవ్ బాబు కుటుంబానికి అండగా నిలబడడం ద్వారా కష్ట సమయంలో కుటుంబానికి అండగా మానవతావాదిగా ఉంటారని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా.. 'సీఎంఆర్ఎఫ్'

**ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేత**



ఖమ్మం , మే 23 (వాయిస్ టుడే): కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాం**

అనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో..: నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్, మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.